బాధితులు ఆందోళన చెందవద్దు

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 10: విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా హయత్‌నగర్‌లోని రేడియో స్టేషన్ వద్ద తమ గుడిసెలు కోల్పోతున్న బాధిత కుటుంబాలు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి భరోసానిచ్చారు. మంగళవారం నేషనల్ హైవే విస్తరణలో భాగంగా హయత్‌నగర్ రేడియో స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన తడకలతో వేసుకున్న షెడ్లను ఆర్‌అండ్‌బీ అధికారులు కొన్నింటిని తొలగించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా ఉంటామని హామీనిచ్చారు. అక్కడి నుంచి ఆర్‌అండ్‌బీ అధికారి ధర్మారెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ఇప్పటికే ప్రభుత్వంతో చర్చించామని తెలిపారు. కొన్ని రోజులు వారికి అవకాశమివ్వాలని అనంతరం మరొక చోటుకు తరలిస్తామని వివరించగా బాధితులు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, గుడిసెవాసులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

అగ్ని ప్రమాదంలో టైలర్ షాపు దగ్ధం

రూ.7లక్షల మేర ఆస్తినష్టం.. న్యాయం చేయాలని కోరిన బాధితుడు

మన్సూరాబాద్, అక్టోబర్ 10: టైలరింగ్ షాపులో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో సుమారు రూ.7లక్షల మేర ఆస్తినష్టం సంభవించింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. బాధితుడి కథనం ప్రకారం.. మన్సూరాబాద్ చౌరస్తా సమీపంలోని హనుమాన్ దేవాలయం పక్కన రెండున్నర సంవత్సరాలుగా ఇంజాపూర్‌కు చెందిన నారాయణరెడ్డి సుప్రీం పేరుతో టైలర్ షాపును నడుపుతున్నాడు. యథా విధిగా సోమవారం రాత్రి 10:30 గంటలకు షాపును మూసి వేసి ఇంటికి వెళ్లిపోయాడు. మంగళవారం తెల్లవారు జామున 3:30 గంటల సమయంలో మన్సూరాబాద్‌కు చెందిన లక్ష్మారెడ్డి టైలర్ షాపు నుంచి పొగలు రావడాన్ని గమనించాడు. విషయాన్ని నారాయణరెడ్డితో పాటు ఫైర్ ఇంజిన్ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. ఫైర్ ఇంజిన్ సిబ్బంది అక్కడి చేరుకునేలోపే టైలర్ షాపులో ఉన్న సామగ్రి పూర్తి దగ్ధమయ్యింది. టైలర్ షాపులో ఉన్న సుమారు రూ.7లక్షల విలువైన ఖాజా మిషన్, బటన్స్ మిషన్, రెండు స్టిచ్చింగ్ మిషన్స్, ఓవర్‌లాక్ మిషన్, టైలరింగ్ మెటీరియల్, దసరా పండుగ సందర్భంగా విక్రయించేందుకు తీసుకువచ్చిన రూ. 2.50 లక్షల విలువ చేసే కొత్త బట్టలు, కస్టమర్స్‌కు చెందిన లక్ష రూపాయల విలువైన బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. టైలర్ షాపు దగ్ధమవ్డం వలన తీవ్రంగా నష్టపోయాయని తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు. విషయాన్ని తెలుసుకున్న మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని దగ్ధమైన టైలర్ షాపును పరిశీలించాడు. బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
O.S.No. 2904 of 2019
Between;
Ch.Ashok .....PLAINTIFF
And
Sri.Kudumula Damodhar Reddy ....DEFENDANTS
To
Sri.Damodhar Reddy Kudumula Plot No 70, Sai Nagar Badangapet Ranga Reddy District 500058, #H.No.21-70, Sai Nagar Badangapet Ranga Reddy District 500058,
Take notice that Plaintiff is filed O.S.No. 2904 of 2019against you Defendant on the file of the Hon'ble Senior civil judge, Ranga Reddy District at .L.B. Nagar for recovery money. The said O.S.No. 2904 of 2019is posted to 14-10-2023, for your appearance.
Hence you defendant No.4 is direct to appear before the said court on 14-10-2023 at 10.30 A.M. either personally or through your advocate. Failing which the matter will be decided on merits expertis.
(BY ORDER OF THE COURT)
Sd/- **T.L.MURALIMOHAN**, Advocate, Flat No 109, 1st floor, HSR AMRUT AKASH, Apartment Lingojiguda, Saroornagar Ranga reddy district-500035. **9848666725**

PUBLIC NOTICE
Date: 09-10-2023
General Public hereby call upon you that my client **P. NAGASAI, Aadhaar No: 5200 4828 7675, S/o P. RAMA CHARY,** R/o D.No. 22-1-422, Kali Khabar, Charminar, Hyderabad, T.S., intends to purchase the Plot No. 47, H.No. 1-7-83 (Old No. 7-36/1), Admeasuring 179.4 square yards or 150 square meters, Chaitanyapuri, Kothapet, Saroornagar Circle-5, LB Nagar Zone, Uppal Mandal, under GHMC, Medchal-Malkajgiri District T.S., from its owners **1) Parankusham Neela Venkata Ramana (Cell No: 9866155238, S/o. P. Narayana Swamy, 2) Smt. P. Indrani, W/o. P N V Ramana and 3) P. Nipun,** S/o. PNV Ramana, R/o. Hyderabad, for valid sale consideration amount, this is to inform the general public and all concern if anybody having objections by persons, Financial Institutions etc., if entered into any prior Agreements, Deed or Deeds with the above said persons, the objection will be raised within Seven days (7 days) form the date of publish of this Notice with strict proof of documentary evidence and contact in the below said address, otherwise my client will pay the balance sale consideration and complete the Registration formalities. Whoever wants to challenge this public notice shall challenge in writing within Seven days from the date of this Public Notice and all the correspondence after the prescribed period shall not be considered and treated as null and void.
Sd/- **POTHAMSHETTY NAGESH, M. RAJITHA,** Advocates
H.No. 3-5-385, Flat No. G-1, Omsree RK Enclave, Vittalwadi, Narayanaguda, Hyderabad-29,
Cell: 9885317896, 8328160847.
Place: Hyderabad, Date: 09-10-2023.

నేడు బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

వనస్థలిపురం, అక్టోబర్ 10: రాజ్యాధికారం, బీసీలు అనే అంశంపై బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షుడు బొమ్మ రఘురాం నేత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలకు బీసీలకు సముచిత న్యాయం ఇవ్వాలని కోరారు. అన్ని బీసీ సంఘాల నాయకులు, ఉద్యమకారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

నెహ్రూనగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామంతాపూర్, అక్టోబర్ 10 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రామంతాపూర్‌లోని నెహ్రూనగర్, శారదానగర్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు మంగళవారం కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారు లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాలకూర శ్రీకాంత్ గౌడ్, ముస్తాక్, పాల్వాయి మధుసూదన్‌రెడ్డి, సంపత్‌రావు, రాజు యాదవ్, సూరంశంకర్, శ్రీనివాస్, కొప్పు నర్సింగ్‌రావు, బుస శంకర్, చాంద్‌పాష, బోసాని పవన్‌కుమార్, శ్రీకాంత్, ప్రశాంత్ గౌడ్, వెంపటి శీను, మద్దురి శ్రీనివాస్, దయాకర్‌రెడ్డి, యాపిల్‌శీను, మారుతి, వనంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాథమ్మ, లక్ష్మి, సబితా, మున్న, లడ్డుబాయ్, బాబురావు, మల్లేశ్ యాదవ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఆర్ గెలుపు ఖాయం

కాప్రా, అక్టోబర్ 10 : ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్ అన్నారు. కాప్రాలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న ఇందిరాగౌడ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితురాలినై పార్టీలో చేరినట్టు తెలిపారు. నాగలక్ష్మి, ప్రకాశ్, శ్రావణ్, స్వప్న, శ్రీమాన్, శేషాచార్యులు, ప్రవీణాచార్యులు, ప్రియదర్శిని, విద్య తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.

చెత్త నిర్వహణలో సిబ్బందికి సహకరించాలి

వనస్థలిపురం, అక్టోబర్ 10: కాలనీల్లో చెత్త నిర్వహణలో ప్రజలు సిబ్బందికి సహకరించాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. మంగళవారం పలు కాలనీల్లో పర్యటించారు. రహదారుల పక్కన, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను డబ్బాల్లో నిల్వ ఉంచి ఆటో, రిక్షాల్లో తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైదేహినగర్ కాలనీలో చెత్తను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఆన్‌లైన్ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలి

హయత్‌నగర్, అక్టోబర్ 10: డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందాలని రంగారెడ్డి జిల్లా ఎంప్లాయిమెంట్ నేషనల్ కెరీర్ స్కీమ్ యంగ్ ప్రొఫెషనల్ కె.విజయ కుమార్ సూచించారు. మంగళవారం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కళాశాల కెరీర్ గైడెన్స్, కాంపిటీటివ్ సెల్ ఆధ్వర్యంలో ''ఆన్‌లైన్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు'' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఎంప్లాయిమెంట్ నేషనల్ కెరీర్ స్కీమ్ యంగ్ ప్రొఫెషనల్ కె.విజయ్ కుమార్ విచ్చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్‌లో ఇంటర్నెట్ ద్వారా ఎంప్లాయిమెంట్ ఎక్సేంజీలో, జాబ్ పోర్టల్‌లో ఏవిధంగా పేరు నమోదు చేసుకోవాలని, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఏవిధంగా వెతికి దరఖాస్తు చేసుకోవాలని, ఎక్కడెక్కడ ఎన్ని ఉన్నాయో తెలుసుకోవాల్సిన సమగ్ర సమాచారంపై విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఆధునిక కాలంలో ఏవిధంగా సమాచారం వెతకాలో, ఉద్యోగ అన్వేషణ ఎలా చేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్న ప్రభ అధ్యక్షత వహించగా కెరీర్ గైడెన్స్, కాంపిటీటివ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, డాక్టర్ జాహెదాబేగం, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ డీవీ రావు, అమరేందర్‌రెడ్డి, ఆవేస్ మొయుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న నేషనల్ కెరీర్ స్కీమ్ యంగ్ ప్రొఫెషనల్ కె.విజయకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్నప్రభ